క్లుప్తంగా

అమ్మవారికి కరెన్సీ అలంకరణ



సీతంపేటలో సచివాలయం ఎదుట అమ్మవారికి కరెన్సీ అలంకరణ

దెందులూరు: దసరా ఉత్సవాల్లో భాగంగా సీతంపేటలో అమ్మవారిని నిర్వాహకులు గురువారం లక్ష రూపాయల నగదుతో అలంకరించారు. తొలుత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

విజేతలకు బహుమతులు



విజేతలకు బహుమతులు అందిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

దెందులూరు: గోపన్నపాలెం కనకదుర్గమ్మ ఆలయంలో కోలాటం, నృత్య ప్రదర్శనలో విజేతలకు గురువారం ఉత్సవ కమిటీ సభ్యులు బహుమతులు అందజేశారు. సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్, ఎంపీటీసీలు ఏనుగు అంజలి, సువ్వా ప్రభుదాసుల సమక్షంలో విజేతలను అభినందించారు. ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు కొండేటి హనుమంతు, చిన్నవెంకన్న, రాముడు, అచ్చారావు, జోజిబాబు, గ్రంధి ప్రభాకర్ ఉన్నారు.

పేదల సొంతింటి కల సాకారం



కొండలరావుపాలెంలో గృహ ప్రవేశం చేసిన వారిని అభినందిస్తున్న కొఠారు

పెదవేగి : పేదలకు సొంతిల్లు ఉండాలన్న ఆశయంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరిలు కృషి చేస్తున్నారని ఏపీ ఆయిల్ ఫెడ్ రైతు కమిటీ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు అన్నారు. పెదవేగి మండలం కొండలరావుపాలెంలోని జగనన్న కాలనీల్లో నూతనంగా నిర్మించిన పంజగల చిన్నారావు నాగమణిల నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో కొఠారు పాల్గొన్నారు. గృహ యజమానులను అభినందించారు. కార్యక్రమంలో నగర బీసీ కార్పొరేషన్ స్టేట్‌డైరెక్టర్ పంజగల చినబుజ్జి, నరసింహ పాల్గొన్నారు.

ఏలూరు రూరల్ మండలం ఏర్పాటు హర్షణీయం

ఏలూరు రూరల్ : వైఎస్సార్ సీపీ హయాంలో ఏలూరు రూరల్ మండల ఏర్పాటు హర్షణీయమని ఆ పార్టీ సీనియర్ నాయకుడు కొఠారు రామచంద్రరావు అన్నారు. గురువారం చాటపర్రులో తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. ప్రజల కోరిక మేరకు 15 గ్రామాలను కలిపి ఏలూరు రూరల్ మండలంగా ఏర్పాటుచేసిన ఘనత వైఎస్సార్ సీపీకే దక్కుతుందన్నారు. చాటపర్రులో తహసీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగన్నరేళ్ల పాలనలో ఏలూరు రూరల్ మండల గ్రామాల్లో రూ.300 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరికే దక్కిందన్నారు. తొలుత స్థానిక శెట్టిబలిజపేటలో రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

చండీహోమంలో ద్రవ్యాలు సమర్పించిన బాలరాజు

కొయ్యలగూడెం: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక కరాటం వై-జంక్షన్‌లో వేంచేసిఉన్న కనకదుర్గాదేవి ఆలయంలో చండీహోమం నిర్వహించారు. బ్రహ్మశ్రీ కందగిరి విజయకుమార్ ఆచార్యులు, కందగిరి అశోక్ శాస్త్రి పర్యవేక్షణలో హోమగుండంలో ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ద్రవ్యాలు సమర్పించి వేద ఆశీర్వచనాలు అందుకున్నారు. కరెడ్ల వీర్రాజు, తాత రమణయ్య, పాల్గొన్నారు.

ఎద్దు కళేబరం ఖననం

దెందులూరు: జాతీయ రహదారిపై రెండు రోజులుగా ఎద్దు చనిపోయి ఉంది. ఎద్దు కళేబరాన్ని గురువారం ఖననం చేశారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ దెందులూరు మీదుగా వెళుతుండగా ఎద్దు కళేబరం కనిపించడంతో వెంటనే ఖననం చేయాలని జిల్లా పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్‌కు కలెక్టర్ ఫోన్‌లో ఆదేశించారు. జేడీ సూచనలతో దెందులూరు గ్రామ కార్యదర్శి శ్రీనివాస చౌదరి జేసీబీ సాయంతో ఎద్దు కళేబరాన్ని ఖననం చేయించి. ఆ ప్రాంతమంతా బ్లీచింగ్ చల్లించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ



పెదపాడు : సత్యవోలు జగనన్న ఆరోగ్య సురక్ష సభలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్ పర్సన్ పద్మశ్రీ

పెదపాడు : జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరమని జెడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. పెదపాడు మండలం సత్యవోలు గ్రామంలో గురువారం ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. పేదలందరికీ వైద్యం అందించేందుకే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని వివరించారు. గ్రామీణ ప్రజలకు ఇంటివద్దకే కార్పొరేట్ వైద్యం స్పెషలిస్టు వైద్యులచే అందిస్తున్నట్టు చెప్పారు. అవసరమైతే మెరుగైన వైద్యానికి ఏలూరు, గుంటూరు ఆసుపత్రులకు సిఫార్సు చేస్తున్నామని తెలిపారు. అవసరమైన వారికి కళ్లజోళ్లు అందిస్తామన్నారు. పేదలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గ్రామంలో రూ.11 లక్షల వ్యయంతో నిర్మించిన మైక్రో వాటర్ ఫిల్టర్స్‌ను పద్మశ్రీ ప్రారంభించారు. సత్యవోలులో మంచినీటి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేశానన్నారు. పెదపాడులోనూ మైక్రోఫిల్టర్స్ ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అప్పన కనక దుర్గాప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, సర్పంచ్ రంభ ఉమామహేశ్వరి, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపి, జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్, తహసీల్దార్ జీ విజయకుమార్ రాజు, ఎంపీడీఓ ఎస్ నిర్మలజ్యోతి, ఎంఈఓ సబ్బితి నర్సింహమూర్తి, నాయకులు వైకుంఠపు ధనంజయ్, సొంగల మహేశ్వరరావు, బొమ్మి జోగేశ్వరరావు, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, తెంటు శ్రీనివాసరావు, పెంకి శ్రీనివాసరావు, కొట్నాన వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

705 మందికి వైద్య సేవలు

దెందులూరు: కొవ్వలిలో సర్పంచ్ ఇంటేటి మధులత అధ్యక్షతన గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. వైద్య బృందం 705 మందికి సేవలు అందించారు. మందులు, కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్ఏ కృపావరం, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్, ఎంపీడీఓ ఏబీపీపీ లక్ష్మి, తహసీల్దార్ నాంచారయ్య మాట్లాడుతూ ప్రతి గడపగడపకు వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ రుణపడి ఉంటారని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తొలుత ప్రజా ప్రతినిధులతో కృపావరం ప్రతిజ్ఞ చేయించారు. సొసైటీ చైర్మన్ కొమ్మి రాము, ఎంపీటీసీ గొరిపర్తి వరలక్ష్మి రంగారావు, జిల్లా కార్యదర్శి గొల్లా వీరాస్వామి, గ్రామ కార్యదర్శి రంగనాయకమ్మ పాల్గొన్నారు.

జగనన్న సురక్షకు విశేష స్పందన

నిడమర్రు: గ్రామాల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయాల పరిధిలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని జెడ్పీటీసీ సభ్యుడు కోడే కాశి అన్నారు. మండలంలో గత నెల 30 నుంచి ప్రారంభించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు గురువారం పెదనింద్రకొలను వైద్య శిబిరంతో ముగిశాయి. పెదనింద్రకొలను సచివాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన ఏలూరు ఆర్డీవో షేక్ కాజావలీ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల చెంతకే ప్రభుత్వం వైద్య సేవలు తీసుకురావడాన్ని ప్రతీ ఒక్కరూ ఆహ్వానిస్తున్నారన్నారు. మండలంలో 14 గ్రామ సచివాలయాల పరిధిలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల్లో 6,008 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. 650 మందికి ఈసీజీలు, 3,215 మందికి రక్త పరీక్షలు నిర్వహించారు. 1,027 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 85 మందికి కంటి శస్త్రచికిత్సలతో పాటు 400 మందికి కంటి అద్దాలు అందించినట్లు మండల వైద్యాధికారిణి కె. భాగ్యశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా 20 రోజుల పాటు జగనన్న ఆరోగ్య వైద్య శిభిరాల్లో వైద్య సేవలు అందించిన మండల వైద్యాధికారులు కె. భాగ్యశ్రీ, పి. తేజశ్రీతో పాటు ఆశ్రం హాస్పటల్ వైద్యులు ఎబెల్ రాజు, చరణ్‌లను ఆర్డీఓ కాజావలీ, జెడ్పీటీసీ సభ్యుడు కోడే కాశీలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముగ్గళ్ల యాకోబు, వైస్ ఎంపీపీ బండి రమణ విస్సాకు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కోడూరి రాంబాబు, ఎంపీటీసీ చినిమిల్లి నరసింహమూర్తి, సొసైటీ అధ్యక్షులు శివ, తహసీల్దారు బి. సాయిరాజు, ఎంపీడీవో విజయకుమారి పాల్గొన్నారు.

నాచుగుంటలో..

ఉంగుటూరు(గణపవరం): పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పూర్తి భరోసా కల్పించారని, ఆరోగ్యశ్రీ, ఆరోగ్య సురక్ష పథకాలు పేదలకు పూర్తి ఆరోగ్య భద్రత కల్పిస్తున్నాయని ఉంగుటూరు ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి అన్నారు. గురువారం ఉంగుటూరు మండలం నాచుగుంటలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఆమె సందర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ సునీతా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత

గణపవరం: పేదల ఆరోగ్యంపై ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారని, అందులో భాగంగానే ఆరోగ్యసురక్ష వైద్య శిబిరాలను గ్రామగ్రామాన నిర్వహిస్తూ పేదలకుఉచిత వైద్యం అందిస్తున్నారని పిప్పర సర్పంచ్ కాకరబేబి, వైఎస్సార్‌టీఎఫ్ జిల్లా కార్యదర్శి కాకర శ్యాంసన్ అన్నారు. గురువారం గణపవరం మండలం పిప్పరలో నిర్వహించిన ఆరోగ్యసురక్ష వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు ఈశిబిరాలు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ సందర్భంగా 400 మందికి వైద్యులు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లజోళ్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యత



పెదవేగి : అంకన్నగూడెంలో మహిళలకు కంటి పరీక్ష చేస్తున్న దృశ్యం

పెదవేగి : సమాజంలో ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేస్తున్నారని ఎంపీపీ తాతా రమ్య అన్నారు. గురువారం పెదవేగి మండలం అంకన్నగూడెం గ్రామంలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష శిబిరంలో ఆమె పాల్గొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జీఆర్ మనోజ్, ఎంఈఓ-2 అరుణ్ కుమార్, సర్పంచ్ దుక్కిపాటి మహాలక్ష్మీడు, ఎంపీటీసీ పిల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



దెందులూరు: కొవ్వలిలో ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రత్యేకాధికారి కృపావరం, ప్రజాప్రతినిధులు



నిడమర్రు: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో వైద్య సేవలందించిన మండల వైద్యధికారి కె. భాగ్యశ్రీని సత్కరిస్తున్న దృశ్యం



ఉంగుటూరు: నాచుగుంటలో ఆరోగ్యసురక్ష కిట్లు అందజేస్తున్న ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి

నేడు దెందులూరులో జగనన్న ఆరోగ్య సురక్ష

దెందులూరు: స్థానిక ఎస్ఎంఆర్ నగర్ గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని తెలిపారు. దెందులూరు శివారు ప్రాంతాల ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కల్లం నుంచే ధాన్యం కొనాలి

దెందులూరు: ధాన్యం క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలని, కల్లం నుంచే ధాన్యం కొనేలా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం కొవ్వలి సెంటరులో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రైతులు, కౌలు రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

నేడు మదర్‌థెరిస్సా విగ్రహావిష్కరణ

దెందులూరు: స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ జిల్లా నేత కట్టా ఏసుబాబు సొంత నిధులతో ఏర్పాటు చేసిన మదర్‌థెరిస్సా విగ్రహాన్ని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఎంపీ కోటగిరి శ్రీధర్, ఆయిల్‌ఫెడ్ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు, జెడ్పీ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ ప్రసాద్‌లు శుక్రవారం సాయంత్రం ప్రారంభించనున్నట్టు వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి చల్లా మేరీరాజు తెలిపారు. ఈ మేరకు గురువారం సీహెచ్‌సీలో ఏర్పాట్లు పూర్తిచేశారు.


భక్తిశ్రద్ధలతో దసరా ఉత్సవాలు



పెదపాడు : వట్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ అంబికాదేవి



భీమడోలు: గుండుగొలనులో బ్రహ్మచారిణి దేవి అలంకరణ



నిడమర్రు: మందలపర్రులో మహాచండీ అవతారంలో..



పెదపాడు : అమ్మవారికి గాజులు తీసుకెళుతున్న భక్తులు

పెదపాడు : వట్లూరులోని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని అంబికా దేవి అమ్మవారిని మహాచండీ దేవిగా గురువారం భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయం వద్ద దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఏర్పాట్లను అంబికా ప్రసాద్, అంబికా కృష్ణ పర్యవేక్షించారు. పెదపాడులోని గంగాపార్వతీ సమేత సోమేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారికి లక్ష గాజులను సమర్పించేందుకు మహిళలు బారీగా తరలివచ్చారు. సుగ్గల రాధాకృష్ణ మూర్తి ఆధ్వర్యంలో అమ్మవారికి ఆలయ అర్చకులు నౌలూరి మణిదీప్ శర్మ, శ్రీనివాస శర్మ, శ్రీనివాసాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు.

బ్రహ్మచారిణి దేవిగా అమ్మవారు

భీమడోలు: మండలంలోని భీమడోలు, గుండుగొలను, కురెళ్లగూడెం, పూళ్ల, ఎంఎంపురం, నరేడ్లగూడెం తదితర గ్రామాల్లో అమ్మవార్ల ఆలయాల్లో దసరా ఉత్సవాల సందర్భంగా గురువారం విశేష పూజలు చేశబూరు. గుండుగొలనులో అతి పురాతన దేవాలయం శ్రీభ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారు బ్రహ్మచారిణి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ పూజారి లంకా శ్రీనివాస్ ఆధ్వర్యంలో విశేషాలంకరణ చేశారు. పూళ్ల, ఎంఎంపురం గ్రామాల ఇలువేల్పు భవానమ్మ శ్రీమహా చండీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. గుండుగొలనులోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో దసరా మహోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. వగ్వాల అచ్యుతరామారావు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

నిడమర్రులో...

నిడమర్రు: మండలంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మందలపర్రు ఉమా నీలకంఠేశ్వరస్వామి పంచాయితన క్షేత్రంలోని ఉమాదేవి గురువారం మహాచండీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. బువ్వనపల్లి గ్రామ దేవత వడలమ్మ అమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని కరెన్సీ నోట్లుతో ధనలక్ష్మీ దేవిగా అలంకరించారు.

అమరవీరుల త్యాగాలు స్మరించుకోవాలి



భీమడోలులో జాతీయ నాయకులు వేషధారణలో ఉన్న చిన్నారులతో అధికారులు, నాయకులు

భీమడోలు: దేశ రక్షణలో అశువులు బాసిన అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని భీమడోలు ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగలు అన్నారు. భీమడోలు ఎంపీపీ ప్రాంగణం వద్ద గురువారం అమృత కలశ్ యాత్ర పురస్కరించుకుని మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన చిన్నారులు వేసిన జాతీయ నాయకుల వేషధారణ లు చూపరులను ఆకట్టుకున్నాయి. తొలుత వివిధ పాఠశాలలు, గ్రామాల నుంచి అమృతకలశాలతో ఉంచిన మట్టి కుండలను అలంకరించారు. పవిత్రమైన మట్టిని మండలం నుంచి జిల్లా స్థాయికి వాటిని పంపుతామని ఎంపీడీఓ సీహెచ్ పద్మావతిదేవి తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ సభ్యులు తుమ్మగుంట భవానీ రంగలు పాల్గొని స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ, ఎంఈఓలు ఈదుపల్లి శ్రీనివాసరావు, భాస్కర్‌కుమార్, ఐసీడీఎస్ పీఓ కేఏవీఎస్ విజయలక్ష్మి, హెచ్ఎంలు బాలిన సత్యనారాయణ, బాలభాస్కర్, రెడ్డియ్య తదితరులు పాల్గొన్నారు.


ఆయిల్‌పామ్ రైతుల కుదేలు

ఏలూరు (టూటౌన్): కేంద్ర ప్రభుత్వ విధానాలతో ఆయిల్ పామ్ గెలలకు ధర లేక రైతులు కుదేలవుతున్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు మంతెన సీతారాం ఆందోళన వ్యక్తం చేశారు. టన్ను ఆయిల్ పామ్ గెలలకు రూ.18 వేలు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక పవరుపేటలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో తెల్లం రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. పలు ప్రజా, రైతాంగ సమస్యలపై తీర్మానాలు చేశారు.

పేకాట శిబిరంపై దాడి

భీమడోలు: మండలంలోని పోలసానిపల్లి శివారులో బుధవారం అర్ధరాత్రి పేకాట స్థావరంపై భీమడోలు పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాడుతున్న పోలసానిపల్లి గ్రామానికి చెందిన తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.10,790లు నగదు, నాలుగు మోటార్‌బైక్‌లు, కారును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు భీమడోలు ఎస్సై చావా సురేష్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జూదరుల అరెస్ట్



ఏపూరులో పోలీసుల అదుపులో ఉన్న జూదరులు

పెదపాడు : పేకాడుతోన్న 12 మందిని అరెస్టు చేశామని పోలీసులు తెలిపారు. పెదపాడు మండలం ఏపూరులోని డంపింగ్‌యార్డు వద్ద పేకాట శిబిరంపై దాడి చేసి రూ.20,200, రెండు ఫోన్లు, పేక ముక్కలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఎస్సై చల్లా కృష్ణ తెలిపారు.

శతాధిక వృద్ధురాలి మృతి



పోలమ్మ (104)

పెదపాడు: మండలంలోని వీరమ్మకుంట గ్రామంలో శతాధిక వృద్ధురాలు మృతి చెందింది. మాజీ జెడ్పీటీసీ కలిపిండి అప్పారావు తల్లి, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సప్పా మోహనమురళీ అమ్మమ్మ కలిపిండి పోలమ్మ (104) గురువారం మధ్యాహ్నం మృతి చెందింది. వివిధ పార్టీల నాయకులు పోలమ్మ మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళుల్పించారు. వీరిలో సంబంగి శ్రావణ్‌కుమార్, బొమ్మి ప్రభాకరరావు తదితరులు ఉన్నారు.

ఉత్సాహంగా చదవడం మాకిష్టం



సామూహిక పుస్తక పఠనం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తున్న మండే సుధాకర్

భీమడోలు: భీమడోలు, గుండుగొలను, పూళ్ల శాఖా గ్రంథాలయాల్లో దసరా సెలవుల నేపథ్యంలో నిర్వహిస్తున్న చదవడం-మాకిష్టం శిక్షణ తరగతులు ఐదో రోజు గురువారం ఉత్సాహంగా సాగాయి. జిల్లా కార్యదర్శి ఎం. శేఖర్‌బాబు ఆదేశాల మేరకు భీమడోలు శాఖా గ్రంథాలయంలో గ్రంథపాలకుడు కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమానికి వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన చిన్నారులు 35 మంది హాజరయ్యారు. తమకు నచ్చిన దేశభక్తి, జాతీయ నాయకులు, నీతి కథల పుస్తకాలను సామూహిక పఠనం చేసి వాటి సమీక్షలు రాశారు. అనంతరం డ్రాయింగ్ పోటీల్లో విజేతలను ప్రకటించారు. కార్యక్రమాల్లో లైబ్రేరియన్లు డీఎస్‌బీ అమర్‌నాథ్, జి.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

స్వామిత్వ సర్వే త్వరగా పూర్తి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీపీఓ మల్లికార్జునరావు

గణపవరం: మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వామిత్వ సర్వే కార్యక్రమం త్వరగా పూర్తిచేయాలని జిల్లా పంచాయతీ అధికారి జీవీకే మల్లికార్జునరావు అన్నారు. గురువారం గణపవరం పంచాయతీ కార్యాలయంలో గణపవరం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ సహాయకులు, ఇతర సిబ్బందికి జగనన్న భూసర్వే కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఇళ్ల స్థలాల సర్వే పూర్తిచేయాలని, హద్దులు నిర్ణయించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన 36 కాలమ్స్ ప్రొఫార్మా, విలేజ్ ఇన్ఫర్మేషన్ డేటాలను ఆయన పరిశీలించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ జ్యోతిర్మయి, ఈఓపీఆర్డీ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ పంటలతో ఆరోగ్యానికి మేలు



పెదవేగిలో సేంద్రియ పంటల స్టాల్‌ను ప్రారంభిస్తున్న రామారావు

పెదవేగి : సేంద్రియ పద్ధతిలో పండించిన పంటలు ఆరోగ్యానికి శ్రేష్టమని పెదవేగి రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ వి.రామారావు అన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సేంద్రియ కూరగాయల స్టాల్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రకృతి సిద్ధంగా లభించే వేపాకులు, పొగాకు, గోమూత్రం, పచ్చిమిర్చి, వెల్లుల్లిపాయలతో తయారుచేసిన కషాయాన్ని పంటలకు ఉపయోగించడం వల్ల, వచ్చే దిగుబడి మనిషి ఆరోగ్యానికి ఎంతో మంచిదని అన్నారు. ప్రతి ఒక్కరూ సేంద్రియ పద్ధతిలో సాగుచేసిన పంటలను వినియోగించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం బి.శరత్‌బాబు, సబ్ డివిజనల్ యాంకర్‌లు రిబ్కా, సరోజిని, సీహెచ్ సుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయంలో విజ్ఞాన శిబిరం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో దసరా సెలవుల సందర్భంగా విజ్ఞాన శిబిరం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు చదవడ మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. కాగితాలతో బొమ్మలు తయారు చేయడంలో శిక్షణ ఇచ్చారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు.